# ఎన్.ఎఫ్.టి.ఇ. సభ్యులకు సూచన

బి.ఎస్.ఎన్.ఎల్. జాయింట్ యాక్షన్ కమిటీ పేరు మీద **1) BSNLEU 2) SNEA 3) FNTO 4) ATM** యూనియన్‌లు చేయుచున్న ఆందోళనకు ఎన్.ఎఫ్.టి.ఇ. యూనియన్‌కు ఏ విధమైన సంబంధము లేదు. ఎన్.ఎఫ్.టి.ఇ. యూనియన్ దీనిలో పాల్గొనదు. 13 జిల్లాల లోను ఎన్.ఎఫ్.టి.ఇ. సభ్యులు ఎవరు దీనిలో పాల్గొన కూడదు. ఇది ఎ.పి. సర్కిల్ యూనియన్ జె.ఎ.సి. పిలుపు కాదు. ఎ.పి. సర్కిల్ జె.ఎ.సి. లో ఏవిధమైన ఆందోళన చేయుటకు నిర్ణయించలేదు. అంతేకాకుండా ఎన్.ఎఫ్.టి.ఇ. తో పాటు ఎ.పి.సర్కిల్ జెఎసి. లోని **AIBSNLEA, AIGETOA, SEWA** యూనియన్స్ ఈ ఆందోళనలో పాల్గొనటలేదు అని తెలియపర్చుచున్నాము.

**ఎన్.ఎఫ్.టి.ఇ. ఈ ఆందోళనలో పాల్గొనపోవుటకు కారణములు:-**

1) గుంటూరు జి.ఎం. గార్ని కృష్ణాజిల్లాకు ఎడిషనల్ చార్జిగా వేయుట వలన సర్కిల్ యూనియన్ కు గాని మిగతా 12 జిల్లాలకు / జిల్లా యూనియన్స్‌కు గాని ఏవిధమైన సంబంధము లేదు. ఇది కృష్ణాజిల్లాకు మాత్రమే సంబంధించిన అంశము.

2) పలాన జి.ఎం. ను పలాన ఎస్.ఎస్.ఎ.కు వేయమని గాని వద్దు అని అడిగే సంస్కృతి ఎన్.ఎఫ్.టి.ఇ. యూనియన్‌కు లేదు. సమస్యలను బట్టి స్పందించే తీరు ఎన్.ఎఫ్.టి.ఇ. యూనియన్ సొంతం. జి.ఎం.ను ఎపుడు జి.ఎం. గానే చూస్తాము తప్ప వేరే విధముగా చూడము.

**కృష్ణాజిల్లాలో ట్రాన్సఫర్స్:-**

1) కృష్ణాజిల్లా యూనియన్ రిపోర్టును అనుసరించి– విజయవాడలో మార్కెటింగును, రెవిన్యూను, గ్రోత్ రేటును పెంచుటకు కొన్ని చర్యలు చేపట్టుటలో భాగముగా వాటిలో కార్మికులను భాగస్వామ్యము చేయుటకు గుర్తింపు పొందిన రెండు యూనియన్స్‌ను పిలిచి రెండు, మూడు రౌండు చర్చలు జరుపుట జరిగినది. రెండు యూనియన్స్ కు చెందిన ప్రతినిధులు చర్చలలో పాల్గొనుట జరిగినది. చర్చల సారాంశ ఫలితముగా అనగా ఉభయ పక్షముల అంగీకారంతో విజయవాడలో ట్రాన్సఫర్స్ ఇచ్చుట జరిగినది.

2) ఈ ట్రాన్సఫర్స్ నుండి ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మరియు సి.సి.ఎస్. సొసైటీ కార్యదర్శి మినహాయింపులు పొందుట జరిగినది. కొన్ని మినహాయింపులు పొందారు అంటే మిగతా (ట్రాన్సఫర్స్) అంగీకరించినట్లే.

3) చర్చలలో అంగీకరించి బయటకు వచ్చి ఆందోళనలు చేయడము అనేది సహేతుకమైన చర్య కాదు అనేది ఎన్.ఎఫ్.టి.ఇ.స్థిరమైన అభిప్రాయము.

4) ట్రాన్సఫర్స్ పై భిన్నాభిప్రాయములు, ఎంప్లాయీస్ యొక్క మనోభావములకు విరుద్ధముగా ఉన్నట్లయితే మేనేజ్‌మెంట్ తో చర్చించి అంగీకారము కానీ పక్షంలోనే ఆందోళన చేయవలయును అనేది ట్రేడ్ యూనియన్ పంథా. అవేమియు కాకుండా సర్కిల్ యూనియన్ నే కొన్ని యూనియన్స్ కలిసి ఎస్.ఎస్.ఎ. లోని ఒక విషయములో సర్కిల్ లెవల్ లో ఒకరోజు వ్యవధిలో నోటీసు ఇవ్వడము, అన్ని జిల్లాలలోను ఆందోళన కు దిగడము అనేది సరైన చర్య కాదు అనేది ఎన్.ఎఫ్.టి.ఇ. భావన మరియు స్థిరమైన అభిప్రాయము.

5) ఆందోళనకు వెళ్ళుచున్నాము అని గాని, సహకరించమని గాని ఎన్.ఎఫ్.టి.ఇ. యూనియన్ ను ఏ సర్కిల్ కార్యదర్శి అడగలేదు ఈ విషయమై జె.ఎ.సి. లో గాని సర్కిల్ కార్యదర్శుల మధ్యగాని చర్చ జరగలేదు. వారు ఏకపక్ష నిర్ణయముతో ఆందోళనకు వెళ్ళినారు.

6) కాని ఎన్.ఎఫ్.టి.ఇ. సహకరించుట లేదు, మేనేజ్‌మెంట్ వైపుఉన్నారు. కార్మికుల పక్షాన లేరు అని ప్రచారము చేయడము మంచిదికాదు. ఇది ట్రేడ్ యూనియన్ లో ఆరోగ్యకరమైన పరిణామము కాదు అని సహచర యూనియన్స్ కి విజ్ఞప్తి చేయుచున్నాము.

**ఎన్.ఎఫ్.టి.ఇ. ఎ.పి. సర్కిల్ యూనియన్**
**విజయవాడ**